


## క్రొత్తరూపాయల నోట్లమజా

ఆ రోజు శనివారం దానికితోడు రథ యాత్ర ప్రొద్దున్నుంచి ఇక సాయంత్ర మెప్పుడవుతుందా అని కనిపెట్టుకొని కూచున్నాము. మెల్లగా సాయంత్రం అయింది. నేను మా తమ్ముడు కలసి రథయాత్రకు బయలుదేరేము. మా నాన్నగారు మాకు 5 సరి క్రొత్త రూపాయల నోట్లు ఇచ్చారు. అందులో 3 రూపాయల మామిడిపళ్ళు మిగిలినవి మీ కావలసినవేవో కొనుక్కొని రండర్రా అని చెప్పి యిచ్చేరు.

మెల్లగా నడుచుకుంటు రథయాత్రకు చేరుకున్నాము. రథం దగ్గరకెళ్ళే సరికల్లా ఇంకా దేవుడిని రథంలో పెట్టలేదు. అందుచేత అక్కడ నుంచి తిన్నగా బయలుదేరి పళ్ళ మార్కెటులోకి వెళ్ళేము. అక్కడ పళ్ళుబేరం చేస్తే 1 రూపాయకి 3 పళ్ళు చెప్పింది. మేము 5 అడిగేము అది ఇస్తానంది. సరే అని దానికి 3 రూపాయి నోట్లు తీసియిచ్చాను. అది 15 పళ్ళు లెక్కపెట్టి నాసంచిలో వేసింది. అక్కడ నించి తిన్నగా బయలుదేరి రథం దగ్గర కొచ్చేము. అక్కడ జనం చాలా మంది ఉన్నారు. మేముకూడ అందులోకివెళ్ళి దేముడికి కొబ్బరికాయ కొడ్దామని రుమాలువిప్పి చూసేసరికి కల్లాఅందులో ఒకరూపాయినోటే ఉంది ఏంచేస్తాము ఆ 1 రూపాయి పెట్టే కొబ్బరికాయకొని కొట్టి అక్కడనుంచి తిన్నగా మార్కెట్టులోకి వెళ్ళేము. అక్కడ మేము కొన్నపళ్ళమ్మి దగ్గరకెళ్ళి "ఏ అమ్మి నీకేమైనా ఎక్కువ డబ్బు ఇచ్చానా" అని అడిగేను.

"అదేటమ్మా అలాగంటారు మీరే కదా లెక్కెట్టి యిచ్చినారు" అంది.

"పోనీలే నేనిచ్చిన ఆమూడు రూపాయలు యిలాగివ్వు" అన్నాను ఆ పళ్ళమ్మి మంచిదే వెంటనే తన ఒళ్ళో వేసుకొన్న రూపాయలు తీసి యిచ్చింది. నేను అవి జాగ్రత్తగా లెక్కపెట్టే సరికల్లా ఒకనోటుకి యింకొకటి అంటుకొని ఉంది. సరేఅని ఇదిగో అమ్మి నీ మూడు రూపాయలు అని దాని మూడు రూపాయలు దానికిచ్చేసాను.

బాగుందండి అమ్మాయిగారు ఈ "క్రొత్తరూపాయల నోట్లమజా" అనే ఒక్కలాగ నవ్వింది. మేము మా కావలసినవేవో కొనుక్కొని అక్కడనించి తిన్నగా బయలుదేరి ఇంటిముఖం పట్టాము. ఈ పళ్ళమ్మి మంచిదే ఇంకో త్రి అయితే నాలుగు తిట్లు తిట్టి నా రూపాయినోటు అందులో పెట్టేనని తీసుకుంటుంది కూడాను నా అదృష్టం బావుంది దొరికింది అనుకున్నాను.

పాపాయిలు మీరుకూడ నాలాగే మోసపోకండేం? జాగ్రత్త!

కూమారి లక్ష్మి.

## పట్నం బెంటు

రామన్న ఓ సారి పట్నానికి బైలుదేరాడు. రామన పల్లెటూరివాడే గాని మంచితెలివి, చురుకుగల ఘటం. విశాఖపట్నంలో ఏరోడ్రోం, సింధియా కంపెనీ, అన్నీ చూశాక బీచికి బయలుదేరాడు. లైట్ హవుస్ చూసిన రామన్నకు మతిపోయింది. సంద్రాన్ని చూసి చకితుడయ్యాడు. నోరుతెరచి అదేపనిగా సముద్ర తరంగాల్ని చూట్టం మొదలెట్టేడు. ఇంతలో ముగ్గురు కాలేజీ స్టూడెంట్లు నవ్వుకుంటూ వస్తున్నారు. వాళ్లు రామన్నని పసికట్టారు.

"ఏమోయ్ బైతూ! మీ నాన్నకి పెళ్లి అయిందా?" అని ఒకడు అన్నాడు. బృందమంతా గొల్లుమంది. వెంటనే రామన్న "అదే చూస్తున్నా! మీ అమ్మకీ మా నాన్నకీ పెళ్లి చేద్దామని ఇలా వచ్చా" అన్నాడు. దెబ్బతోవాడు సిగ్గుపడ్డాడు. 'పట్నం బెంటులు' అనుకున్నాడు రామన్న.

రామావరపు వేణుగోపాల రావు.

* * *

## విషము!

ఒకఊళ్లో ఒకయజమాని, నౌకరు ఉండేవాళ్లు. వాళ్లయింట్లో మరెవ్వరూ లేరు. యజమాని పక్కాతాగుబోతు. నౌకరుదానికి రెట్టింపు. యజమాని ఎప్పుడు తాగుతునే గడిపేవాడు. గాని